# హిందూ దత్తతల మరియు భరణపోషణముల చట్టము, 1956.

( 1956లోని 78వ చట్టము )

( 21వ డిసెంబరు, 1956 )

హిందువులలో దత్తతలకును భరణపోషణములకును సంబంధించిన శాసనమును సవరించి క్రోడీకరించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

## అధ్యాయము 1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును హిందూ దత్తతల మరియు భరణపోషణముల చట్టము, 1956, అని పేర్కొనవచ్చును. సంగ్రహ నామము;

(2) ఇది, జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును. విస్తరణ.

2. (1) ఈ చట్టము ఈ క్రిందివారికి వర్తించును:— చట్టము యొక్క వర్తింపు.

(ఏ) వీరశైవుడు, లింగాయతుడు లేక బ్రహ్మ సమాజము, ప్రార్థన సమాజము లేదా ఆర్య సమాజము యొక్క అనుయాయితో సహా, హిందూ మతస్థుడై, ఆ మతము యొక్క ఏదేని రూపమునకు లేదా వికాసదశకు చెందియున్న ఎవరేనివ్యక్తి,

(బీ) బౌద్ధ, జైన, లేక సిక్కు మతమునకు చెందిన ఎవరేని వ్యక్తి, మరియు

(సీ) ఈ చట్టమును చేయకుండినచో, దీనిలో ఉల్లేఖింపబడిన ఏవేని విషయములలో హిందూ శాసనము గాని, ఆ శాసనములో భాగమగు ఏదేని ఆచారము లేక వాడుకగాని, అతనికి వర్తించియుండదని రుజువైననే తప్ప, మతరీత్యా ముస్లిము, క్రైస్తవుడు, పార్శీ లేక యూదుడుకానట్టి ఎవరేని వ్యక్తి.

విశదీకరణము :— ఈ క్రింది వ్యక్తులు, సందర్భానుసారముగ, హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందినవారు :

(ఏ) హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందిన తలిదండ్రులయొక్క ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ ఎవరైనను,

(బీ) తలిదండ్రులలో ఒకరు హిందూ, బౌద్ధ, జైన, లేక సిక్కు మతమునకు చెందినవారై యుండి అట్టి తల్లి లేక తండ్రి చెందియున్న, లేక చెందియుండిన జనజాతి, సమాజము, సముదాయము లేక కుటుంబము యొక్క సభ్యుడుగ పెంచబడినట్టి ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ ఎవరైనను,

(బీబీ) తలిదండ్రులిరువురి చేతను పరిత్యక్తుడై లేక తన తలిదండ్రులెవరో తెలియబడని వాడై ఈ రెండింటిలో ఏ సందర్భములోనైనను, హిందువుగా, బౌద్ధుడుగా, జైనుడుగా లేక సిక్కుగా పెంచబడిన ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ ఎవరైనను, మరియు,

(సీ) మతాంతరణము వలనగాని పునర్మతాంతరణము వలనగాని, హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందియున్న వ్యక్తి ఎవరైనను.

(2) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచనద్వారా అన్యథా ఆదేశించిననే తప్ప, సంవిధానముయొక్క 366వ అనుచ్ఛేదమునందలి ఖండము (25) యొక్క భావములోని ఏదేని అనుసూచిత జనజాతి సభ్యులకు ఈ చట్టములోనిదేదియునువర్తించదు.

(2ఏ) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టములోనిదేదియు, సంఘ రాజ్యక్షేత్రమైన పుదుచ్చేరి లోని రెనోసాంలకు వర్తించదు.

(3) ఈ పరిచ్ఛేదమునందలి నిబంధనలనుబట్టి ఈ చట్టము ఏ వ్యక్తికి వర్తించునో ఆ వ్యక్తి హిందూ మతమునకు చెందినవాడుకాకున్నను, ఈ చట్టము నందలి ఏ భాగములోనైనను, 'హిందువు' అను పదపరిధిలో చేరియున్నట్లు అన్వయించవలెను.

3. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప— నిర్వచనములు.

(ఏ) 'ఆచారము' మరియు 'వాడుక' అను పదములు, దీర్ఘకాలముపాటు నిరంతరముగాను, ఏకరూపతతోను, పాటింపబడినందున ఏదేని స్థానిక ప్రాంతము, జనజాతి, సమాజము, సముదాయము లేక కుటుంబము లోని హిందువులలో శాసనమువలె అమలుకలిగియున్న ఏదేని నియమమును సూచించును:

అయితే, ఆ నియమము నిశ్చితమైనదై యుండవలెను మరియు అనుచితమైనదిగాను లోకనీతికి విరుద్ధమైనదిగాను ఉండరాదు; మరియు

అంతేకాక, ఆ నియమము ఒక కుటుంబమునకు మాత్రమే వర్తించెడిదైన సందర్భములో దానిని పాటించుటను ఆ కుటుంబము విరమించుకొని ఉండరాదు.

(బీ) 'భరణపోషణము' అను పదమునందు

(i) అన్ని సందర్భములలోను, అన్నవస్త్రములకు, ఆవాసమునకు, విద్య, వైద్యపరిచర్యకు చికిత్సకు ఏర్పాటు, చేరియుండును.

(ii) అవివాహిత పుత్రిక విషయమున, ఆమె వివాహమునకై యుక్తమైనట్టియు అనుషంగికమైనట్టియు వ్యయము కూడ, చేరియుండును.

(సీ) 'మైనరు' అనగా పదునెనిమిది సంవత్సరములు నిండని వ్యక్తి అని అర్థము.

**ఈ చట్టమునకు ఇతర శాసనములను అధిగమించు ప్రభావము.**

4. ఈ చట్టములో అన్యథా అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప,—

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలునందున్న హిందూ శాసనమునకు సంబంధించిన ఏదేని శాస్త్రవాక్యము, నియమము లేక అర్థాన్వయము లేదా ఆ శాసనములో భాగమగు ఏదేని ఆచారము, లేక వాడుక, ఈ చట్టములో నిబంధనలు చేయబడిన ఏ విషయములో నైనను ప్రభావరహితమగును.

(బీ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము అమలు నందున్న ఏదేని ఇతర శాసనము, ఈ చట్టములోనున్న ఏ నిబంధనలకైనను అసంగతముగా ఉన్నంత మేరకు హిందువులకు వర్తించదు.

## అధ్యాయము 2

### దత్తత.

**దత్తతలను ఈ అధ్యాయమునననుసరించి క్రమ బద్ధము చేయుట.**

5. (1) ఏ హిందువుగాని ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట ఈ అధ్యాయములోని నిబంధనల ప్రకారము తప్ప, దత్తు తీసికొనరాదు లేక ఈయరాదు; సదరు నిబంధనలను ఉల్లంఘించుచు చేయబడిన ఏ దత్తతయైనను ప్రభావశూన్యమగును.

(2) ప్రభావశూన్యమైన దత్తత వలన, ఏ వ్యక్తికైనను, ఆ దత్తత కారణముగ తప్ప అతడు గాని ఆమె గాని ఆర్జించియుండజాలనట్టి ఏ హక్కులును దత్తు కుటుంబములో కలుగవు; అతనికిగాని ఆమెకు గాని జనక కుటుంబములోగల హక్కులు నాశము కావు.

**చెల్లెడు దత్తతకు ఆపేక్షితాంశములు.**

6. (i) దత్తు తీసికొనుచున్న వ్యక్తికి దత్తస్వీకార అర్హత మరియు దత స్వీకార హక్కుకూడ ఉన్ననేతప్ప,

(ii) దత్తు ఇచ్చు వ్యక్తికి అట్లు ఇచ్చుటకు అర్హత ఉన్ననేతప్ప,

(iii) దత్తు తీసికొనబడు వ్యక్తికి దత్తు తీసికొనబడుటకు అర్హత ఉన్ననేతప్ప, మరియు

(iv) ఆ దత్తత, ఈ అధ్యాయములో పేర్కొనబడిన ఇతర షరతులను పాటించి చేయబడిననేతప్ప,

ఏ దత్తతయు చెల్లదు.

**దత్తస్వీకారమునకు హిందూ పురుషుని అర్హత.**

7. మతిస్థిమితము కలవాడైయున్నట్టియు, మైనరు కానట్టియు హిందూ పురుషుడెవరైనను, పుత్రుని లేక పుత్రికను దత్తు తీసికొను అర్హత కలిగియుండును:

అయితే, అతని భార్య బ్రతికియున్న యెడల, ఆ భార్య సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించిననే తప్ప లేక హిందూ మతమును వదిలివేసిననే తప్ప, లేక మతిస్థిమితము లేనిదని అధికారితగల సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానింప బడిననే తప్ప, ఆమె సమ్మతి లేకుండ అతడు దత్తస్వీకారము చేయరాదు.

విశదీకరణము :— దత్త స్వీకార సమయమున ఒకరికంటె ఎక్కువమంది భార్యలున్నచో, వారిలో ఏ ఒక్కరి యొక్క సమ్మతి యైనను పై వినాయింపు ఖండములో నిర్దిష్టపరచబడిన కారణములలో దేనివలననైనను అవసరము లేకున్ననే తప్ప, భార్యలందరి సమ్మతియు అవసరమై యుండును.

8. (ఏ) మతిస్థిమితము కలిగియున్నట్టి — దత్త స్వీకారమునకు హిందూ స్త్రీకి అర్హత

(బీ) మైనరు కానట్టి, మరియు

(సీ) వివాహిత కానట్టి, లేక వివాహిత యైన యెడల, ఆ వివాహము విచ్ఛేదము చేయబడినట్టి, లేక భర్త మరణించుట గాని సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించుట గాని, హిందూ మతమును వదిలివేయుట గాని మతిస్థిమితము లేని వాడని అధికారితగల సమర్థన్యాయస్థానముచే ప్రఖ్యానింపబడుటగాని సంభవించినట్టి,

హిందూ స్త్రీ యెవరైనను పుత్రుని లేక పుత్రికను దత్తు తీసికొనుటకు అర్హత కలిగియుండును.

9. (1) బిడ్డయొక్క తండ్రికి, లేక తల్లికి, లేక సంరక్షకునికిని తప్ప, ఏ ఇతర వ్యక్తికిని బిడ్డను దత్తుఇచ్చుటకు అర్హతఉండదు. — దత్తు ఇచ్చుటకు అర్హులైన వ్యక్తులు

(2) తండ్రి బ్రతికియున్న యెడల, ఉపపరిచ్ఛేదములు (3) మరియు (4) లోని నిబంధనలకు లోబడి అతడు మాత్రమే దత్తుఇచ్చు హక్కు కలిగియుండును. కాని తల్లి సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించిననే తప్ప, లేక హిందూ మతమును వదలివేసిననే తప్ప, లేక మతిస్థిమితము లేనిదని అధికారితగల సమర్థన్యాయస్థానముచే ప్రఖ్యానింప బడిననే తప్ప, ఆమె సమ్మతి లేకుండ అట్టి హక్కును తండ్రి వినియోగించరాదు.

(3) తండ్రి మరణించినచో, లేక సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించినచో, లేక హిందూ మతమును వదలుకొనినచో లేక మతిస్థిమితము లేనివాడని అధికారితగల సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానింప బడినచో, తల్లి బిడ్డను దత్తు ఈయవచ్చును.

(4) తల్లిదండ్రు లిరువురును మరణించిన యెడల, లేక సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించిన యెడల, లేక బిడ్డను పరిత్యజించిన యెడల, లేక మతిస్థిమితము లేనివారని అధికారితగల సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానింపబడిన యెడల, లేక బిడ్డయొక్క తలిదండ్రులెవరో తెలియకున్నయెడల, ఆ బిడ్డ యొక్క సంరక్షకుడు న్యాయస్థానము యొక్క పూర్వానుజ్ఞతో ఆబిడ్డను, తాను దత్తు చేసికొనవచ్చును లేక ఏ వ్యక్తికైనను దత్తు ఈయవచ్చును.

(5) ఉపపరిచ్ఛేదము (4) క్రింద సంరక్షకునకు అనుజ్ఞ నిచ్చుటకు పూర్వము, బిడ్డయొక్క వయస్సును మరియు మనోవికాసమును దృష్టియందుంచుకొని దత్తు విషయమున ఆ బిడ్డ యొక్క ఇష్టమును తగురీతిగా పర్యాలోచించి ఆ బిడ్డకు దత్తు శ్రేయస్కరమనియు, అనుజ్ఞకొరకు దరఖాస్తు పెట్టిన వ్యక్తి, న్యాయస్థానము మంజూరు చేయునట్టి డబ్బు లేక బహుమానము తప్ప, దత్తతకు ప్రతిఫలముగా ఏట్టి డబ్బుగాని బహుమానముగాని తీసికొనలేదనియు, లేక తీసికొనుటకు కరారు చేసికొనలేదనియు, మరియు ఏ వ్యక్తియు దరఖాస్తుదారుకు ఎట్టి డబ్బు చెల్లించలేదనియు లేక ఎట్టి బహుమానమును ఈయలేదనియు, లేక చెల్లించుటకు గాని ఇచ్చుటకుగాని కరారు చేసికొనలేదనియు, న్యాయస్థానము రూఢిచేసికొనవలెను.

విశదీకరణము :—ఈ పరిచ్ఛేదము నిమిత్తము —

(i) 'తండ్రి' అను పదపరిధిలో దత్తుతండ్రి చేరడు; 'తల్లి' అను పదపరిధిలో దత్తుతల్లి చేరదు.

(i ఏ) 'సంరక్షకుడు' అనగా బిడ్డ యొక్క శరీరమునకైనను లేక శరీరమునకు ఆస్తికి రెంటికైనను రక్షణబాధ్యత కలిగియున్న వ్యక్తి అని అర్థము, మరియు అందు ఈ క్రింది వారు చేరి యుందురు:——

(ఏ) బిడ్డ తండ్రి లేక తల్లి యొక్క వీలునామాద్వారా నియమింపబడిన సంరక్షకుడు, మరియు,

(బీ) న్యాయస్థానముచే నియమింపబడిన లేక ప్రఖ్యానింపబడిన సంరక్షకుడు, మరియు

(ii) 'న్యాయస్థానము' అనగా దత్తుతీసికొనబడు బిడ్డ దేని అధికారిత యొక్క స్థానిక హద్దులలో సాధారణముగా నివసించుచుండునో ఆ నగర సివిలు న్యాయస్థానము లేదా జిల్లాన్యాయస్థానము అని అర్థము.

10. ఈ క్రింది షరతులు నెరవేరిననే తప్ప, ఏ వ్యక్తియు దత్తు తీసికొనబడుటకు అర్హుడు కాడు, అవేవనగా :— — దత్తు తీసికొన బడదగు వ్యక్తులు

(iii) వివాహితులైన వ్యక్తుల దత్తస్వీకారమును అనుమతించునట్టిదియు, ఆ పక్షకారులకు వర్తించునట్టిదియు అయిన ఏదేని ఆచారము లేక వాడుక ఉన్ననే తప్ప, అతనికి లేక ఆమెకు వివాహము జరిగి యుండకుండుట;

(iv) పదునైదు సంవత్సరములు నిండిన వ్యక్తుల దత్తస్వీకారమును అనుమతించునట్టిదియు ఆ పక్షకారులకు వర్తించు నట్టిదియు అయిన ఏదేని ఆచారము లేక వాడుక ఉన్ననే తప్ప, అతనికి లేక ఆమెకు పదునైదు సంవత్సరములు నిండియుండకుండుట.

చెల్లెడు దత్తతకు ఇతర షరతులు

11. ప్రతి దత్తస్వీకారములో ఈ క్రింది షరతులు పాటింపబడవలెను:—

(i) పుత్రుని దత్త స్వీకారము చేసికొను పక్షమున, ఎవరిచే దత్తు చేసికొనబడుచున్నదో ఆ దత్తు తండ్రికి లేక దత్తుతల్లికి దత్తత సమయమున (ఔరస రక్తసంబంధమువలనగాని దత్తతవలనగాని) హిందూ పుత్రుడు లేక పౌత్రుడు లేక ప్రపౌత్రుడు జీవించి యుండరాదు.

(ii) పుత్రికను దత్త స్వీకారము చేసికొను పక్షమున, ఎవరిచే దత్తు చేసికొనబడుచున్నదో ఆ దత్తు తండ్రికి లేక దత్తుతల్లికి దత్తత సమయమున (ఔరస రక్తసంబంధమువలనగాని, దత్తత వలనగాని) హిందూ పుత్రిక లేక పౌత్రి జీవించియుండరాదు.

(iii) దత్తత పురుషునిచే చేసికొనబడుచుండి దత్తు తీసికొనబడు వ్యక్తి స్త్రీ అయినచో, దత్తు తండ్రి, దత్తు చేసికొనబడు వ్యక్తి కంటె, వయస్సులో కనీసము ఇరువది యొక్క సంవత్సరములు పెద్దవాడై యుండవలెను.

(iv) దత్తత స్త్రీచే చేసికొనబడుచుండి దత్తు తీసికొనబడు వ్యక్తి పురుషుడు అయినచో, దత్తు తల్లి దత్తు చేసికొనబడు వ్యక్తికంటె వయస్సులో కనీసము ఇరువది యొక్క సంవత్సరములు పెద్దదై యుండవలెను.

(v) ఒకే బిడ్డను, ఇద్దరు లేక అంతకెక్కువ మంది వ్యక్తులు ఏకకాలములో దత్తు తీసికొనరాదు.

(vi) బిడ్డయొక్క జనక కుటుంబమునుండి, లేక పరిత్యజింపబడిన బిడ్డఅయిన లేదా తలిదండ్రులెవరో తెలియరాని బిడ్డ అయిన సందర్భములో, ఆ బిడ్డ పెంచబడిన స్థానము లేదా కుటుంబమునుండి, దత్తు కుటుంబమునకు ఆ బిడ్డను తరలించు ఉద్దేశముతో, తల్లిదండ్రులచేగాని, సంబంధించిన సంరక్షకునిచే గాని, వారి ప్రాధికారము క్రింద గాని, ఆ బిడ్డ వాస్తవముగా దత్తు ఈయబడవలెను మరియు తీసికొనబడవలెను:

అయితే దత్తత చెల్లునదిగా ఉండుటకు దత్తహోమము అవశ్యకము కాదు.

దత్తత పరిణామములు.

12. దత్తుబిడ్డను, దత్తు తీసికొనిన తేదీ నుండి సమస్త ప్రయోజనములకు దత్తు తండ్రి లేక దత్తుతల్లి యొక్క బిడ్డగా భావించవలెను; అట్టి తేదీ నుండి, ఆ బిడ్డకు జనక కుటుంబముతో సమస్త అనుబంధములు తెగిపోయి వాటి స్థానములో దత్తుకుటుంబముతో దత్తతను బట్టి అట్టి అనుబంధములు ఏర్పడినట్లు భావించవలెను:

అయితే——

(ఏ) ఆ బిడ్డ, తన జనకకుటుంబమునందే యుండియుండినచో వివాహము చేసికొనరానట్టి ఏ వ్యక్తినైనను వివాహము చేసికొన రాదు;

(బీ) దత్తుబిడ్డయందు దత్తతకు పూర్వము నిహితమై యుండిన ఏదేని ఆస్తి, జనక కుటుంబము లోని సంబంధుల పోషణబాధ్యతతోసహా, అట్టి ఆస్తియొక్క స్వామ్యములో ఏవైన బాధ్యతలు ఇమిడియున్న యెడల అట్టి బాధ్యతలకు లోబడి, ఆ వ్యక్తియందే నిహితమై కొనసాగుచుండును.

(సి) దత్తుబిడ్డ, దత్తతకు పూర్వము ఏ వ్యక్తి యందైనను నిహితమై యుండినట్టి ఏదేని సంపదను, ఆ వ్యక్తికిలేకుండునట్లు చేయడు.

తమ ఆస్తులను వ్యయనము చేయుటకు దత్తు తల్లిదండ్రుల హక్కు.

13. తద్విరుద్ధముగా ఏదైన కరారు ఉన్ననే తప్ప, సజీవ వ్యక్తుల మధ్య చేయబడు బదిలీ ద్వారా గాని వీలునామా ద్వారాగాని తన ఆస్తిని వ్యయనము చేయుటకు దత్తుతండ్రికి, లేక దత్తుతల్లికి గల అధికారము బిడ్డకు దత్తత వలన హరింపబడదు.

కొన్ని సందర్భములలో దత్తు తల్లి ఎవరని నిర్ధారణ చేయుట.

14. (1) భార్య బ్రతికియుండగా ఒక హిందువు, బిడ్డను దత్తు తీసికొనిన యెడల, ఆ భార్యను దత్తుని తల్లిగా భావించవలెను.

(2) దత్తత ఒకరికంటె ఎక్కువ మంది భార్యల సమ్మతితో చేసికొనబడిన యెడల వారిలో అందరికంటె ముందు వివాహముచేసికొనిన భార్యను దత్తు తల్లిగాను ఇతర భార్యలను సవతి తల్లులుగాను భావించవలెను.

(3) విధురుడు లేక బ్రహ్మచారి ఒక బిడ్డను దత్తు తీసికొనిన యెడల, ఆ తరువాత అతడు వివాహము

(4) వితంతువు లేక అవివాహిత స్త్రీ బిడ్డను దత్తు తీసికొనిన యెడల, ఆ తరువాత ఆమె వివాహము చేసికొనిన భర్తను దత్తుబిడ్డకు సవతి తండ్రిగా భావించవలెను.

15. చెల్లెడు విధముగా జరిగిన దత్తతను, దత్తుతండ్రిగాని, దత్తుతల్లిగాని, లేక ఎవరేని ఇతర వ్యక్తిగాని రద్దు చేయ వీలులేదు. మరియు దత్తు తీసికొనబడిన బిడ్డ దత్తుబిడ్డగా అట్టి తన ప్రతిపత్తిని వదలుకొని తన జనకకుటుంబమునకు తిరిగిపోవుటకును వీలులేదు. చెల్లెడు దత్తతను రద్దు చేయరాదు.

16. దత్త స్వీకారమును రికార్డు చేసినట్లు తాత్పర్యమునిచ్చుచు దత్తు విచ్చు వ్యక్తిచేతను దత్తు తీసికొను వ్యక్తిచేతను సంతకము చేయబడి, తత్సమయమున అమలులోనుండు ఏదైన శాసనము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని దస్తావేజును న్యాయస్థాన సమక్షమున దాఖలు చేయబడినపుడెల్లను, అది నిజముకాదని రుజువు పరచబడినవే తప్ప మరియు అట్లు రుజువు పరచబడు వరకు, ఆ దత్తత ఈ చట్టము యొక్క నిబంధనలను పాటించుచు చేయబడినదని ఆ న్యాయస్థానము పురోభావన చేయవలెను. దత్తతలకు సంబంధించిన రిజిస్ట్రీకృత దస్తావేజుల గురించి పురోభావన.

17. (1) ఏ వ్యక్తియు, ఎవరేని వ్యక్తియొక్క దత్తతకు ప్రతిఫలముగా ఎట్టి డబ్బుగాని ఇతర బహుమానము గాని తీసికొనరాదు, లేక తీసికొనుటకు కరారు చేసికొన రాదు; ఏ వ్యక్తియు, ఈ పరిచ్ఛేదముచే నిషేధింపబడిన డబ్బు, లేక బహుమానము ఏ ఇతరవ్యక్తికి నియ్యరాదు, లేక ఇచ్చుటకు కరారు చేసికొనరాదు. కొన్నిచెల్లింపుల నిషేధము.

(2) ఏ వ్యక్తియైనను, ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించినచో, అతడు ఆరు మాసముల దాక ఉండగల కారావాసముతో గాని జుర్మానాతోగాని ఈరెండింటితోగాని శిక్షింపబడును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద అభియోగమేదియు, రాజ్య ప్రభుత్వము యొక్క లేక రాజ్య ప్రభుత్వముచే ఈ విషయమున ప్రాధికారము పొందిన అధికారి యొక్క, పూర్వమంజూరీ లేకుండ, తేబడరాదు.

## అధ్యాయము 3

### భరణ పోషణము.

18. (1) ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు లోబడి, ఒక హిందూ భార్య, ఆమె వివాహము ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము జరిగినను తరువాత జరిగినను, తాను బ్రతికి యున్నంత కాలము తన భర్తచే పోషింపబడుటకు హక్కు కలిగియుండును. భార్యకు భరణ పోషణము

(2) హిందూ భార్య—

(ఏ) తనను భర్త విడిచిపెట్టినచో, అనగా యుక్తమైన కారణము లేకుండను తన సమ్మతి లేకుండను తన కోరికకు విరుద్ధముగను తనను వదలి పెట్టినచో, లేక తనను బుద్ధిపూర్వకముగా ఉపేక్ష చేసినచో,

(బీ) భర్తతో కలిసి నివసించుటవలన తనకు కీడు లేదా హాని కలుగునని తన మనసులో సహేతుకముగా భయము కలుగునంత క్రూరముగా భర్త తన పట్ల ప్రవర్తించినచో,

(సీ) భర్త తీవ్రమైన కుష్ఠు వ్యాధిగ్రస్తుడైనచో,

(డీ) తన భర్తకు వేరొక భార్య బ్రతికియున్నచో,

(ఈ) తన నివాస గృహములోనే తన భర్త ఉంపుడు కత్తెను తెచ్చిఉంచినచో లేక మరొకచోట ఉంపుడుకత్తెతో అలవాటుగా నివసించుచుండుచో,

(ఎఫ్) తన భర్త మరొక మతమునకు మారినందువలన హిందూమతమునకు చెందకుండినచో,

(జి) వేరుగా ఉండుటకు సమర్థనీయమైన ఏదైన ఇతర కారణము ఉన్నచో,

భరణపోషణలకు తనకు గల క్లెయిమును కోలుపోకుండ తన భర్తనుండి వేరుగా జీవించుటకు ఆమెకు హక్కు ఉండును.

(3) హిందూ భార్య శీలవతి కానిచో లేక మరొక మతమునకు మారినందువలన హిందూమతమునకు చెందకుండుచో తన భర్త నుండి వేరుగా నివసించుటకును, భరణము పొందుటకును ఆమెకు హక్కు ఉండదు.

19. (1) వివాహము ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము జరిగినను తరువాత జరిగినను హిందూ భార్యకు తన భర్త మరణించిన పిమ్మట, తన మామ నుండి భరణపోషణము పొందుటకు హక్కు ఉండును: వితంతువైన కోడలు యొక్క భరణపోషణము

అయితే ఆమె సొంత సంపాదనతో లేదా తన ఇతర ఆస్తితో తనను తాను పోషించుకొనలేని యెడల, అట్లుపోషించు కొనలేని మేరకును, లేక ఆమెకు సొంత ఆస్తి యేదియు లేనప్పుడు—

(ఏ) ఆమె భర్త, లేక తండ్రి లేక తల్లి యొక్క సంపదనుండి గాని,

(బీ) ఆమెకు పుత్రుడు లేక పుత్రిక ఉన్నచో, అతని లేక ఆమె నుండి గాని, అతని లేక ఆమె సంపద నుండి గాని,

పోషణము పొందలేని యెడల, అట్లు పొందలేనంత మేరకును,
ఆమెకు ఈ హక్కు ఉండును.

(2) కోడలు ఎట్టి వాటాయు పొందనట్టిదియు మామ స్వాధీనములోనున్నట్టిదియు అయిన ఏదైన సహదాయ ఆస్తితో కోడలిని పోషించు స్తోమత మామకు లేని యెడల, (1)వ ఉపపరిచ్ఛేదము క్రింద ఏ బాధ్యతయు మామపై అసలు జరుపదగినదై యుండదు, మరియు అట్టి ఏ బాధ్యతయైనను కోడలు పునర్వివాహము చేసికొనగనే అంతమొందును.

**బిడ్డల యొక్కయు: వృద్ధులైనతల్లిదండ్రుల యొక్కయు భరణ పోషణము.**

20. (1) ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, హిందువు, తాను బ్రతికినంత కాలము తన ఔరస లేక అనౌరస సంతానమును మరియు వృద్ధులైన లేక, అశక్తులైన తన తల్లిదండ్రులను పోషించుటకు బాధ్యుడై లేక బాధ్యురాలై యుండును.

(2) ఔరస లేక అనౌరస బిడ్డ, తాను మైనరుగా ఉన్నంత కాలము, తన తండ్రి నుండి లేక తల్లి నుండి భరణపోషణము కోరవచ్చును.

(3) వృద్ధులైన లేక అశక్తులైన తల్లిదండ్రులను, లేదా వివాహము కాని పుత్రికను పోషించుటకు ఒక వ్యక్తికి గల బాధ్యత, సందర్భానుసారముగ, ఆ తండ్రి, తల్లి లేక వివాహము కాని పుత్రిక సొంత సంపాదనతో లేక ఇతర ఆస్తితో తనను తాను పోషించుకోలేనంత మేరకు ఉండును.

విశదీకరణము :— ఈ పరిచ్ఛేదములో 'తల్లి' అను పదపరిధిలో బిడ్డలు లేని సవతి తల్లి చేరియుండును.

**ఆశ్రితుల నిర్వచనము.**

21. ఈ అధ్యాయము నిమిత్తము, "ఆశ్రితులు" అనగా మృతుడైనవ్యక్తి యొక్క ఈ క్రింది సంబంధులు:—

(i) అతని లేక ఆమె తండ్రి,

**(ii) అతని లేక ఆమె తల్లి,**

(iii) అతని వితంతువు, పునర్వివాహము చేసికొనకుండు నంతవరకు.,

(iv) అతని లేక ఆమె పుత్రుడు, లేక అతని పూర్వమృత పుత్రుని యొక్క పుత్రుడు, లేక అతని పూర్వమృత పుత్రుని యొక్క పూర్వమృత పుత్రుని పుత్రుడు, అతడు మైనరుగా నుండు నంతవరకు: అయితే, పౌత్రుని విషయములో అతడు తన తండ్రి యొక్క లేక తల్లి యొక్క సంపదనుండి, మరియు ప్రపౌత్రుని విషయములో అతడు తన తండ్రి యొక్క లేక తల్లి యొక్క లేక పితామహుని యొక్క లేక పితామహి యొక్క సంపదనుండి, భరణపోషణము పొందలేని యెడలను, అట్లు పొందలేనంత మేరకును;

(v) అతని లేక ఆమె యొక్క అవివాహితయగు పుత్రిక, లేక అతని పూర్వమృత పుత్రుని యొక్క అవివాహితయగు పుత్రిక, లేక అతని పూర్వమృత పుత్రుని యొక్క పూర్వమృత పుత్రుని అవివాహితయగు పుత్రిక, ఆమె అవివాహితగా నుండు నంతవరకు: అయితే, ఒక పౌత్రి విషయములో ఆమె తన తండ్రి యొక్క లేక తల్లి యొక్క సంపదనుండి మరియు ప్రపౌత్రి విషయములో ఆమె తన తండ్రి యొక్క లేక తల్లి యొక్క లేక పితామహుని యొక్క లేక పితామహి యొక్క సంపదనుండి భరణపోషణము పొందలేని యెడలను, అట్లు పొందలేనంత మేరకును,

(vi) వితంతువైన అతనిపుత్రిక: అయితే ఆమె—

(ఏ) తన భర్త యొక్క సంపదనుండి, లేక

(బీ) తనకు పుత్రుడు లేదా పుత్రిక ఉన్నచో అతనినుండిగాని, ఆమెనుండి గాని లేదా అతని లేదా ఆమె సంపద నుండి గాని, లేక

(సీ) తన మామ నుండి లేదా అతని తండ్రి నుండి, లేదా వారిరువురిలో ఎవరి సంపదనుండి యైనను

భరణపోషణము పొందలేని యెడలను, పొందలేనంత మేరకును;

(Vii) అతని పుత్రుని యొక్క, లేక అతని పూర్వమృతపుత్రుని పుత్రుని యొక్క ఏ వితంతువైనను, ఆమె పునర్వివాహము చేసికొనకుండు నంత వరకు: అయితే ఆమె తన భర్త యొక్క సంపద నుండి, లేక తనకు పుత్రుడు లేదా పుత్రిక ఉన్నచో అతని నుండి లేక ఆమె నుండి గాని అతని లేక ఆమె సంపదనుండి గాని, పౌత్రుని వితంతువు విషయములో ఆమె తన మామ యొక్క సంపద నుండి

(viii) అతని లేక ఆమె యొక్క అనౌరస మైనరు పుత్రుడు, అతడు మైనరుగా ఉండు నంతవరకు;

(ix) అతని లేక ఆమె యొక్క అనౌరస పుత్రిక, ఆమె అవివాహితగా ఉండునంతవరకు.

22. (1) మృతుడైన హిందువు యొక్క వారసులు తాము ఆ మృతుని నుండి వారసత్వములో పొందిన సంపదనుండి ఉపపరిచ్ఛేదము (2) నిబంధనలకు లోబడి, ఆ మృతుని ఆశ్రితులకు భరణపోషణములు ఏర్పాటు చేయుటకు బాధ్యులై యుందురు. ఆశ్రితులభరణ పోషణము.

(2) ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట మరణించు హిందువు యొక్క సంపదలో ఆశ్రితుడు మరణశాసన యుక్త లేక మరణశాసనరహిత ఉత్తరాధికారము ద్వారా ఎట్టి వాటాను పొందని యెడల, ఆ ఆశ్రితునకు,ఆ సంపదను పొందిన వారి నుండి ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, భరణ పోషణము పొందుటకు హక్కు ఉండును.

(3) సంపదను పొందిన వ్యక్తులలో ఒక్కొక్కరి బాధ్యత, ఆ సంపద విలువలో అతడు లేక ఆమె పొందిన వాటా లేక భాగము యొక్క విలువ ఏ అనుపాతములో ఉండునో ఆ అనుపాతములో ఉండును.

(4) ఉపపరిచ్ఛేదము (2) లేక (3) లో ఏ మియున్నప్పటికిని, తానే ఆశ్రితుడు లేక ఆశ్రితురాలు అగు ఏ వ్యక్తియు, ఈ చట్టము క్రింద భరణపోషణమునకై తనకు రావలసిన దానికన్న తక్కువ విలువగల, వాటా లేక భాగము పొందియున్నచో, లేక తన వంతు ఇచ్చుకొను బాధ్యతలను నెరవేర్చినట్లయితే అట్టివాటా లేక భాగము అట్లు రావలసిన దాని కంటే తక్కువ విలువ గలదగుచో, ఇతరుల భరణపోషణమునకు తనవంతుగా ఇచ్చుకొనుటకు అతడు బాధ్యుడు కాడు లేక ఆమె బాధ్యురాలు కాదు.

23. (1) ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద ఏదైన భరణపోషణము ఇప్పించవలెనా, ఆట్లయిన యెడల, ఎంత ఇప్పించవలెను అనునది నిర్ధారణ చేయుట న్యాయస్థానము యొక్క వివేచనాధికారములో ఉండును మరియు అట్లు నిర్ధారణ చేయుటలో, సందర్భాను సారముగా, ఉపపరిచ్ఛేదము (2) లోగాని ఉపపరిచ్ఛేదము (3) లోగాని పొందుపరచిన విషయములు వర్తించు నంత మేరకు ,న్యాయస్థానము వాటిని తగురీతిగా దృష్టియందుంచుకొనవలెను. భరణ పోషణ మొత్తము.

(2) భార్యకు, బిడ్డలకు, లేక వృద్ధులైన లేదా అశక్తులైన తల్లి దండ్రులకు ఏదైన భరణపోషణము ఈ చట్టము క్రింద ఇప్పించవలసిన యెడల, ఆ మొత్తమును నిర్ధారణ చేయుటయందు—

(ఏ) పక్షకారుల స్థితిని మరియు ప్రతిపత్తిని,

(బీ) క్లెయిముదారుని యుక్తమైన అక్కరలను,

(సీ) క్లెయిముదారు వేరుగా నివసించుచున్నచో, అట్లు నివసించుట సమర్థనీయమా అను విషయమును,

(డీ) క్లెయిముదారు యొక్క ఆస్తి విలువ మరియు అట్టి ఆస్తినుండి లేక క్లెయిముదారు యొక్క సొంత సంపాదననుండి లేక ఏదేని ఇతర ఆధారము నుండి లభించు ఏదేని రాబడిని;

(ఈ) ఈ చట్టము క్రింద భరణపోషణము పొందుటకు హక్కు దారులైన వ్యక్తు లెందరనువిషయమును దృష్టియందుంచుకొనవలెను.

(3) ఒక ఆశ్రితునికి ఏదైన భరణపోషణము ఈ చట్టము క్రింద ఇప్పించ వలసిన యెడల, ఆ మొత్తమును నిర్ధారణ చేయుటయందు—

(ఏ) మృతుని ఋణముల చెల్లింపునకు ఏర్పాటు చేసిన పిమ్మట, అతని సంపద యొక్క నికర విలువను;

(బీ) మృతుని వీలునామా క్రింద, ఆశ్రితుని గూర్చి చేయబడిన ఏదైన ఏర్పాటును,

(సీ) ఇద్దరి మధ్యగల భాంధవ్యపు అంతరమును,

(డీ) ఆశ్రితుని యుక్తమైన అక్కరలను,

(ఈ) ఆశ్రితునికి మృతునికి మధ్య పూర్వము ఉండిన సంబంధములను,

(ఎఫ్) ఆశ్రితుని యొక్క ఆస్తి విలువను మరియు అట్టి ఆస్తి నుండి లేక అతని లేదా ఆమె సంపాదన నుండి లేక ఏదైన ఇతర ఆధారము నుండి, లభించు ఏదేనిరాబడిని,

(జీ) ఈ చట్టము క్రింద భరణపోషణము పొందుటకు హక్కుదారులైన ఆశ్రితులు ఎందరు అను విషయమును,

దృష్టియందుంచుకొనవలెను.,

భరణపోషణమును క్లెయిము చేయువ్యక్తి హిందువై యుండవలెను.

24. ఏ వ్యక్తియైనను మరొక మతమునకు మారినందువలన హిందూ మతమునకు చెందకున్నచో అతనికి లేక ఆమెకు అధ్యాయము క్రింద భరణపోషణము పొందుటకు హక్కు ఉండదు.

పరిస్థితులు మారినపుడు భరణపోషణము మొత్తములో మార్పు చేయవచ్చును.

25. ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వముగాని ప్రారంభమైన పిమ్మట గాని న్యాయస్థానపు డిక్రీద్వారానైనను, కరారు ద్వారా నైనను భరణపోషణ మొత్తము నియతము చేయబడి ఆటుతరువాత మార్పుట సమర్థనీయమగునట్లు, పరిస్థితులలో ప్రధానమైన మార్పు జరిగిన యెడల, ఆ మొత్తమును మార్చవచ్చును.

ఋణములకు అగ్ర ప్రాధాన్యత ఈయబడవలసి యుండుట.

26. పరిచ్ఛేదము 27 లోని నిబంధనలకు లోబడి, మృతునిచే చేయబడిన లేక చెల్లించవలసిన ఎటువంటి ఋణములకైనను, ఈ చట్టము క్రింద భరణపోషణమునకై అతని ఆశ్రితులకు ఉండు క్లెయిముల కంటె అగ్ర ప్రాధాన్యత ఈయవలెను.

భరణ పోషణము ఎప్పుడు ప్రభారితమగును.

27. మృతుని వీలునామా ద్వారాగానీ, న్యాయస్థానపు డిక్రీ ద్వారా గాని, ఆశ్రితునికినీ ఆ మృతుని సంపదయొక్క లేదా అందలి ఏదైన భాగము యొక్కసొంతదారునకును మధ్య జరిగిన కరారు ద్వారా గాని, అన్యధా గాని మృతుని సంపదపై ప్రభారము కల్పింప బడిననే తప్ప, ఈ చట్టము క్రింద ఆశ్రితుని భరణపోషణమునకైగల క్లెయిము ఆ సంపదపై లేక అందలి భాగముపై ప్రభారితము కాదు.

భరణపోషణ హక్కుపై ఆస్తి బదిలీ ప్రభావము.

28. ఒక ఆశ్రితుడు ఒక సంపద నుండి భరణ పోషణము పొందుటకు హక్కు కలిగి యుండగా, అట్టి సంపద లేక అందలి ఏదేని భాగము బదిలీ చేయబడిన యెడల, బదిలీ దారుకు ఆ హక్కును గురించి తెలిసియున్నచో, లేక ఆ బదిలీ ప్రతిఫలరహితమైనదైనచో, భరణ పోషణము పొందు హక్కు ఆ బదిలీదారుపై అమలు జరుపబడవచ్చును, కాని ఆ హక్కును గురించి తెలియని సప్రతిఫల బదిలీదారుపై అమలు జరుపబడరాదు.

## అధ్యాయము 4

### రద్దులు మరియు వ్యావృత్తులు

29. [రద్దులు] రద్దుచేయు మరియు సవరణచేయు చట్టము 1960 (1960లోని 58వ చట్టము) 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచిద్వారా రద్దు చేయబడినది.]

వ్యావృత్తులు

30. ఈ చట్టములోని దేదియు, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేయబడిన ఏ దత్తతకును భంగము కలిగించదు; మరియు అట్టి ఏదైన దత్తత చెల్లునా లేదా అను విషయమును, ఆ దత్తత ప్రభావమును, ఈ చట్టము చేయబడకుండిన ఎట్లో అట్లే నిర్ధారణ చేయవలెను.

# వివిధములైన వైయక్తిక శాసనముల (విస్తరణ) చట్టము, 1959
## (1959 లోని 48 వ చట్టము)

(4వ డిసెంబరు, 1959)

కొన్ని వైయక్తిక శాసనములను, అవి ఇపుడు అమలులో లేనట్టి భారత దేశభాగములకు విస్తరింప జేయుట కొరకు నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదవ సంవత్సరములో ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :—

1. (1) ఈ చట్టమును వివిధములైన వైయక్తిక శాసనముల (విస్తరణ) చట్టము, 1959అని పేర్కొన వచ్చును. సంగ్రహ నామము, ప్రారంభము.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలు లోనికి వచ్చును.

2. ఈ చట్టములో "నియత దినము" అనగా ఈ చట్టము అమలులోనికి వచ్చు తేదీ అని అర్థము. నిర్వచనము

3. అనుసూచి I లో నిర్దిష్టమైన చట్టములు, అందు నిర్దిష్ట పరచిన రీతిగా నియత దినమున మరియు అప్పటి నుండి సవరింపబడినవగును. కొన్ని చట్టముల విస్తరణ మరియు సవరణ.

4. (1) అనుసూచి II లో నిర్దిష్టమైన అనుశాసనములు మరియు అనుసూచి 1లో నిర్దిష్టమైన చట్టములకు తుల్యమైన ఇతర అనుశాసనములు, నియత దినమునకు అవ్యవహిత పూర్వము అవి విస్తరించియున్నట్టి ఆయా రాజ్య క్షేత్రములలో, నియత దినమున మరియు అప్పటి నుండి, రద్దు అగును. రద్దు మరియు వ్యావృత్తి.

(2) ఉపపరిచ్ఛేదము (1) లోనిదేదియు—

(ఏ) అట్లు రద్దు చేయబడిన ఏ అనుశాసనము యొక్క పూర్వపు అమలుకైనను, లేక ఆ అనుశాసనము క్రింద తగు రీతిగా చేయబడిన లేక అనుభవింపబడిన దేనికైనను, లేక

(బీ) అట్లు రద్దు చేయబడిన ఏదేని అనుశాసనము క్రింద ఆర్జింపబడిన, ప్రాప్తించిన లేక ఉపగతమైన హక్కుకు, విశేషాధికారమునకు, బాధ్యతకు, దాయిత్వమునకు దేనికైనను లేక

(సీ) అట్లు రద్దు చేయబడిన ఏదేని అనుశాసనమును ఉల్లంఘించుచు చేయబడిన ఏదైన అపరాధమును గూర్చి ఉపగతమైన శాస్తికి, సమపహరణకు లేక శిక్షకు దేనికైనను, లేక

(డీ) పైనచెప్పబడిన ఏదేని హక్కు, విశేషాధికారము, బాధ్యత,దాయిత్వము, శాస్తి, సమపహరణము లేక శిక్షను గూర్చిన దర్యాప్తుకు, శాసనబద్ధచర్యకు లేక ప్రత్యుపాయమునకు దేనికైనను

భంగము కలిగించదు.

మరియు ఈ చట్టము చేయబడకుండిన ఎట్లో అట్లే, ఏదైన అట్టి దర్యాప్తు, శాసనబద్ధచర్య, లేక ప్రత్యుపాయము ప్రారంభింప బడవచ్చును, కొనసాగింపబడ వచ్చును లేక అమలు పరచబడవచ్చును, మరియు ఏదైన అట్టి శాస్తి, సమపహరణ, లేక శిక్ష విధింపబడవచ్చును:

అయితే, అట్టి అనుశాసనము క్రింద చేయబడినదేదైనను లేక తీసికొనబడిన ఏ చర్యయైనను, ఆయా రాజ్య క్షేత్రములకు ఇప్పుడు విస్తరింప జేయబడిన చట్టములోని తత్తుల్యమైన నిబంధన క్రింద చేయబడినట్లు లేక తీసికొనబడినట్లు భావింపబడవలెను, మరియు సదరు చట్టము క్రింద చేయబడిన దేనిద్వారాగాని లేక తీసికొనబడిన ఏ చర్యద్వారా గాని త్రోసిపుచ్చబడిననే తప్ప మరియు అట్లు త్రోసిపుచ్చబడునంతవరకు, ఆ ప్రకారమే అమలు నందుండుట కొనసాగవలెను.

అనుసూచి–1

(3వ పరిచ్ఛేదము చూడుడు)

మతాంతరితుల వివాహ విచ్ఛేదన చట్టము, 1866

(1866లోని 21వ చట్టము)

35వ పరిచ్ఛేదము :— "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరి యుండిన రాజ్య క్షేత్రములు మినహా" అను దానికి బదులు "జమ్మూ కాశ్మీరు రాజ్యము మరియు మణిపూరు సంఘ రాజ్యక్షేత్రము మినహా" అనునది ఉంచవలెను.

ఆనంద వివాహ చట్టము, 1909

(1909లోని 7వ చట్టము)

1వ పరిచ్ఛేదము :— ఉపపరిచ్ఛేదము(2)లో "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములు మినహా" అను దానికి బదులు "జమ్మూ–కాశ్మీరు రాజ్యము మినహా" అనునది ఉంచవలెను.

హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

(1916లోని 15వ చట్టము)

1వ పరిచ్ఛేదము :– ఉపపరిచ్ఛేదము(2)నకు బదులు —

"(2) ఇది, జమ్మూ–కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును" అనునది ఉంచవలెను.

హిందూ వారసత్వ (నిరర్హతల తొలగింపు) చట్టము, 1928

(1928లోని 12వ చట్టము)

1వ పరిచ్ఛేదము:— ఉపపరిచ్ఛేదము(2)లో "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములు మినహా" అనుదానికి బదులు "జమ్మూ–కాశ్మీరు రాజ్యముమినహా" అనునది ఉంచవలెను.

2వ పరిచ్ఛేదము :—"వారసత్వము నుండి లేక" అనునది వదలి వేయవలెను.

హిందూ విద్యత్తాభిలాభముల చట్టము, 1930

(1930లోని 30వ చట్టము)

1వ పరిచ్ఛేదము:— ఉపపరిచ్ఛేదము(2)లో "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములు మినహా" అనుదానికి బదులు "జమ్మూ–కాశ్మీరు రాజ్యము మినహా" అనునది ఉంచవలెను.

ముస్లిం వైయక్తిక శాసన (షరియత్) వర్తింపు చట్టము, 1937

(1937లోని 26వ చట్టము)

1వ పరిచ్ఛేదము:— ఉపపరిచ్ఛేదము(2)లో "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా" అనుదానికి బదులు "జమ్మూ–కాశ్మీరు రాజ్యము మినహా" అనునది ఉంచవలెను.

ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1939

(1939లోని 8వ చట్టము)

1వ పరిచ్ఛేదము:— ఉప పరిచ్ఛేదము(2)లో "1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా" అనుదానికి బదులు "జమ్మూ–కాశ్మీరు రాజ్యము మినహా" అనునది ఉంచవలెను.

అనుసూచి –II

(పరిచ్ఛేదము 4 (1)ని చూడుడు)

హిందూ బదలాయింపులు మరియు అనురిక్థములు (మదరాసు నగర) చట్టము, 1921 (1921లోని

హైదరాబాదు హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1344 ఫసలీ ( 1344 ఫసలీ లోని 5వ హైదరాబాద చట్టము ).

హైదరాబాదు ( కేంద్ర చట్టముల వర్తింపు) చట్టము, 1952 ( 1952లోని 48వ హైదరాబాదుచట్టము), అది అనుసూచిIలో నిర్దిష్టపరచబడిన చట్టములలో దేనికైనను సంబంధించియున్నంతవరకు.

ఆంధ్రప్రదేశ్ ( శాసనముల విస్తరణ) చట్టము, 1958(1958లోని 23వ ఆంధ్రప్రదేశ చట్టము), అది హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1930కి సంబంధించియున్నంత వరకు.

సౌరాష్ట్ర రాజ్య ( కేంద్ర మరియు బొంబాయి చట్టముల వర్తింపు) అధ్యాదేశము, 1948 (1948లోని 25వ సౌరాష్ట్ర అధ్యాదేశము ), అది—

(ఏ) హిందూ వారసత్వ (నిరర్హతల తొలగింపు) చట్టము, 1928 (1928లోని 12వ చట్టము) నకు మరియు

(బీ) హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1930 ( 1930లోని 30వ చట్టము) నకు

సంబంధించియున్నంతవరకు.

సౌరాష్ట్ర ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1952 (1952లోని 26వ సౌరాష్ట్ర చట్టము).

ట్రావంకోరు ముస్లిం ఉత్తరాధికార చట్టము, 1108 ( 1108లోని 11వ చట్టము )

కొచ్చిన్ ముస్లిం ఉత్తరాధికార చట్టము, 1108 ( 1108లోని 15వ చట్టము ).

ట్రావంకోరు హిందూ వారసత్వ ( నిరర్హతల తొలగింపు ) చట్టము, 1114 ( 1114లోని 18వచట్టము).

ట్రావంకోరు హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1117 ( 1117లోని 3 వ చట్టము ).

కొచ్చిన్ ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1120 ( 1120లోని 22వ చట్టము ).

మధ్య భారత (శాసనముల అనుకూలానుసరణ) చట్టము, సంవత్ 2009 ( 1953లోని 1వ చట్టము), అది—

(ఏ) ఆనంద వివాహ చట్టము, 1909 ( 1909లోని 7వ చట్టము) నకు;

(బి) హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916 ( 1916లోని 15వ చట్టము )నకు;

(సీ) హిందూ వారసత్వ ( నిరర్హతల తొలగింపు) చట్టము, 1928 ( 1928లోని 12వ చట్టము)నకు;

(డి) హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1930 ( 1930లోని 30వ చట్టము) నకు మరియు,

(ఈ) ముస్లిం వైయక్తిక శాసన ( షరియత్) వర్తింపు చట్టము, 1937 ( 1937 లోని 26వ చట్టము) నకు;

సంబంధించియున్నంతవరకు.

మధ్య భారత ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1956 ( 1956లోని 14వ చట్టము ).

మదరాసు హిందూ బదలాయింపుల మరియు అనురిక్థముల చట్టము, 1914(1914లోని 1వ మద్రాసు చట్టము).

మైసూరుకు విస్తరింపజేయబడినట్లు, మైసూరు మతాంతరితుల వివాహ విచ్ఛేదన చట్టము, 1866 ( 1866 లోని 21వ మైసూరు చట్టము ).

మైసూరు హిందూ శాసన ( స్త్రీల హక్కుల) చట్టము, 1933 ( 1933లోని 10వ మైసూరుచట్టము) లోని 6వ పరిచ్ఛేదము.

మైసూరు హిందూ వారసత్వ (నిరర్హతల తొలగింపు) చట్టము, 1938 (1938లోని 5వ మైసూరుచట్టము).

మైసూరు ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1943 ( 1943లోని 43వ మైసూరు చట్టము ).

రాజస్థాన్ సంయుక్త రాజ్యపు ముస్లిం వైయక్తిక శాసన ( షరియత్) వర్తింపు అధ్యాదేశము, 1949 ( 1949లోని 14వ అధ్యాదేశము ).

రాజస్థాన్ (కేంద్ర శాసనముల అనుకూలానుసరణ) అధ్యాదేశము, 1950 (1950లోని 4వ అధ్యాదేశము),అది—

(ఏ) ఆనంద వివాహ చట్టము, 1909 ( 1909లోని 7వ చట్టము ) నకు;

(బీ) హిందువుల ఆస్తి వ్యయన చట్టము, 1916 ( 1916లోని 15వ చట్టము) నకు;

(సీ) హిందూ వారసత్వ ( నిరర్హతల తొలగింపు) చట్టము, 1928 ( 1928లోని 12 వ చట్టము)నకు;

(డి) హిందూ విద్వత్తాభిలాభముల చట్టము, 1930 ( 1930లోని 30వ చట్టము) నకు మరియు,

(ఈ) ముస్లిం వివాహ విచ్ఛేదన చట్టము, 1939 ( 1939లోని 8వ చట్టము ) నకు;

సంబంధించియున్నంతవరకు.